హైదరాబాద్ వార్త

ఎండలు సుర్రున..
మీటరు గిర్రున

-సూర్యుని ధాటికి విలవిల్లాడుతున్న నగరవాసులు
-గృహాలు, ఆఫీసుల్లో అధికంగా వాడకం
-ఇప్పటికే 4421 మెగావాట్ల డిమాండ్ నమోదు
-ఏప్రిల్,మే నెలల్లో మరింత పెరిగే అవకాశం

హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:

భానుడి భగభగలతో గ్రేటర్ జోన్‌లో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో పెరుగుతంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విద్యుత్ డిమాండ్ కొత్త రికార్డును సృష్టించింది. మంగళవారం (మార్చి 3)రోజున గరిష్ట విద్యుత్ డిమాండ్ 4,421 మెగావాట్లకు చేరుకుంది. ఇప్పటివరకు నమోదైన గరిష్ట విద్యుత్ డిమాండ్ ఇదే. గత ఏడాది మే 6న అత్యధికంగా 4,352 మెగావాట్ల రికార్డును ఈసారి మార్చి నెలలోనే అధిగమించడం విశేషం. సాధారణంగా వేసవి తీవ్రత పెరిగే మే నెలలో విద్యుత్ వినియోగం గరిష్ట స్థాయికి చేరుతుంది. అయితే ఈసారి ఉష్ణోగ్రతలు ముందుగానే పెరగడం, వాణిజ్య, గృహ వినియోగం అధికం కావడం వల్ల మార్చి ప్రారంభంలోనే రికార్డు స్థాయి డిమాండ్ నమోదైంది. ప్రధానంగా ఎయిర్ కండీ షనర్లు, కూలర్ల వినియోగం పెరుగు



తుం
డటంతో డి
మాండ్ భారీగా నమోదవుతుంది.అయితే మేచి వరి వరకు వాతావారణం ఉష్ణోగ్రతలు ఇలానే ఉండవచ్చునని వాతవరణ అధికారులు తెలుపుతున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగం ఇంకా పెరిగే అవకాశం ఉందని ట్రాన్స్‌ఫార్మర్లపైలోడ్ పడకుండా పలు ప్రాంతాల్లో మొబైల్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు విద్యుత్ అధికారులు తెలుపుతున్నారు.

పెరిగిన విద్యుత్ వాడకం..

డిమాండ్ ఏస్థాయిలో పెరిగిన సబ్‌స్టేషన్లలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఏజీకాలనీలోని స్కాడా భవనం నుంచి ఆపరేషన్ అధికారులు నిరంతరం సర్కిళ్ల వారీగా నమోదవుతున్న విద్యుత్ వినియోగంపై దృష్టి కేంద్రీకరించారు. హైదరాబాద్ సెంట్రల్ సౌత్, సైబర్ సిటీ, సికింద్రాబాద్, బంజారాహిల్స్, రంగారెడ్డి ఈస్ట్, వెస్ట్,నార్త్ సర్కిళ్ల పరిధిలో విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో గృహాలు ఆఫీసులు,ప్రైవేట్ కంపెనీల్లో ఏసీలు, కూలర్ల వినియోగం భారీగా పెరిగిందని అధికారులు చెబుతున్నారు. మధ్యాహ్నం ఒకటి నుంచి సాయంత్రం 5వరకు విద్యుత్ డిమాండ్ ఎక్కువగా నమోదవుతోందని ఆపరేషన్ అధికారులు పేర్కొంటున్నారు. ఉష్ణోగ్రతలు బట్టి వినియోగంలో మార్పు చోటుచేసుకుంటున్నాయని వినియోగం ఇలానే పెరిగితే అది నాలుగు వేలు దాటే అవకాశం ఉందన్నారు.

ఏటికేటికి నిర్మాణాలు పెరుగుతుండటంతో అభివృద్ధి పేరిట పచ్చధనం కనుమరుగవుతుంది. ఈనేపథ్యంలో ఉష్ణోగ్రతల పెరుగుదల కన్పిస్తుది. చెట్ల సంఖ్య తగ్గడతో చల్లధనం కోసం కూలర్లు, ఏసీలు వాడితే తప్ప వేసవి వేడి నుంచి ఉపశమనం పొందే వాతావరణం లేదు. ఇవన్నీ కరెంట్ వాడకం పెరిగేందుకు కారణమే. వినియో గం దారులు పెరగడం, నగరం విస్తరించడం, ఏటా ఏసీలు వాడే వారి సంఖ్య వంటి కారణాలు విద్యుత్ డిమాండ్‌ను పెంచేస్తున్నాయి.

డిమాండ్‌కు అనుగుణంగా ఏర్పాట్లు
: సిఎండీ జితేష్ వి పాటిల్

రికార్డు స్థాయిలో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నిరంతర సరఫరా అందించేందుకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టామని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో, 33 కేవీ/11 కేవీ ఫీడర్ల పై, సబ్ స్టేషన్ల లోని పవర్ ట్రాన్స్ ఫార్మర్ల లోడ్‌ను పర్యవేక్షించాలని ఇప్పటికే క్షేత్ర స్థాయి అధికారులను, సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. సబ్ స్టేషన్‌ల పనితీరు, డిమాండ్, సప్లైలపై ప్రతి రోజూ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రారంభానికి సిద్ధమైన మరో రెండు చెరువులు

-రేపు బమ్మకున్ ఉద్ దౌలా
-నాలుగైదు రోజుల్లో కూకట్‌పల్లి నల్లచెరువు
-సిఎం చేతుల మీదుగా ప్రారంభానికి సన్నాహాలు

హైదరాబాద్, మార్చి 4 ప్రభాతవార్త:

మరో రెండు చెరువులు నగర ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. పాతబస్తీలోని బమ్మకున్ ఉద్ దౌలా చెరువుతో పాటు.. కూకట్ పల్లిలోని నల్ల చెరువు ప్రారంభానికి సిద్ధమయ్యాయి. ఈ నెల 6వ తేదీన బమ్మకున్ ఉద్ దౌలా చెరువును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఆతర్వాత మరో రెండు మూడు రోజుల్లో కూకట్ పల్లి నల్ల చెరువును కూడా సీఎం నగర ప్రజలకు అందుబాటులోకి తేనున్నారు. హైడ్రా మొదట విడత చేపట్టిన 6 చెరువుల్లో ఇప్పటికే అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట గతేడాది సెప్టెంబరు 28న ప్రారంభమైన విషయం తెలిసిందే.. మరో మూడు చెరువులు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటికి తోడు రెండో విడత మరో 14 చెరువులను హైడ్రా అభివృద్ధి చేయడానికి కసరత్తు చేస్తోంది. ఇలా నగరంలో మురికి కూపాలుగా మారిన చెరువుల రూపురేఖలు మార్చే పనిలో హైడ్రా నిమగ్నమైంది. ముఖ్యంగా పాతబస్తీలో నిజాంల నాటి చారిత్రక చెరువుకు హైడ్రా ప్రాణం పోసింది. కబ్జాలను తొలగించి ఊపిరిలూదింది. ఆక్రమణలతో ఆనవాళ్లే కోల్పోయిన చెరువును బతికించింది. చరిత్రను తవ్వితీసిన మాదిరి చెరువును రూపొందించి చారిత్రక వైభవాన్ని చాటింది. ఒకవైపు ఉన్న నాటి కట్టను మరింత పటిష్టం చేసి వాకింగ్ ట్రాక్‌ను హైడ్రా నిర్మించింది. కట్టపై ఓపెన్ జిమ్‌ను పెట్టి అన్ని వయసులవారి ఆరోగ్యానికి బాటలు వేసింది. చెరువు లోపలి వైపు ఫెన్సింగ్ పనులను పూర్తి చేసింది. చిన్నారులు ఆడుకునేందుకు ఇరువైపులా ప్లే ఏరియాలను అభివృద్ధి చేశారు. వృద్ధులు సేద దీరే విధంగా అక్కడ గజబోలు నలువైపులా నిర్మించారు. చెరువుకు మూడు వైపులా ప్రవేశ మార్గాలను అందుబాటులోకి తెచ్చారు. నిజాంల కాలంలో ఈ చెరువుకు ఎంతో

బమ్మక్ చెరువు

ప్రారంభానికి సిద్ధమైన నల్లచెరువు

చరిత్ర ఉందని.. దానిని పునరావృతం చేసేలా.. చుట్టూ ఔషధగుణాలున్న మొక్కలతో పాటు.. చల్లటి నీడనిచ్చే చెట్లను నాటారు. సీసీటీవీ కెమేరాలను ఏర్పాటు చేసి.. హైడ్రా ప్రధాన కార్యాలయం నుంచి పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశారు.

చెరువు చుట్టూ చరిత్ర..

అడుగడుగునా చారిత్రక ఆనవాళ్లు, ఎన్నో విశేషాలు స్థానికంగా ఉన్న వృద్ధులు పలు విధాలుగా వివరిస్తున్నారు. రాజేంద్రనగర్, ఆరాంఘర్, కాటేదాన్ ప్రాంతాల నుంచి వచ్చే వరద ఈ చెరువుకు చేరేదని చెబుతున్నారు. నిజాంల కాలంలో మీరాలం ట్యాంక్‌ను రాజులు, బమ్మకున్ ఉద్ దౌలా చెరువును రాణులు స్నానాలకు వినియోగించేవారని చెబుతున్నారు. అలాగే బమ్మకున్ ఉద్ దౌలా చెరువులో వనమూలికల చెట్లు, కొమ్మలు వేసి.. ఆ దిగువున నిర్మించిన బావిలోకి వచ్చిన ఊట నీటిని తాగేందుకు నిజాం పాలకులు వినియోగించేవారని మరి కొంతమంది వివరిస్తున్నారు. ఔషధగుణాలున్న ఈ నీటిని మాత్రమే నిజాంలు వినియోగించేవారంటున్నారు. అంతే కాదు.. ఈ చెరువు చుట్టు సువాసనలు వెదజల్లే పూల మొక్కలు విరివిగా ఉండేవని.. ఆ పూలన్నీ చెరువులో పడడంతో ఇక్కడి నీటిని సెంటు తయారీకి వినియోగించేవారని.. ఇందుకోసం అరబ్ దేశాలకు ఇక్కడి నీరు తీసుకెళ్లేవారంటున్నారు. ఇలా ఎంతో చరిత్ర ఉన్న ఈ చెరువు మళ్లీ పునరుద్ధరణకు నోచుకోవడం చాలా ఆనందంగా ఉందని పలువురు సంబర పడుతున్నారు.

కూకట్‌పల్లి నల్లచెరువు..

వరద నీరు ఎటు వెళ్లాలో తెలియని నిర్మాణాలు. కాంక్రీట్ జంగిల్‌గా మారిన ప్రాంతంలో కూకట్ పల్లి నల్లచెరువు ఆక్రమణలకు గురై బిక్కుబిక్కు మంటున్న తరుణంలో హైడ్రా దృష్టి ఆ చెరువుపై పడింది. మురుగు నీటితో దుర్గంధభరితంగా మారిన ఈ చెరువును అభివృద్ధి చేయాలని హైడ్రా నిర్ణయించింది. 2024 సెప్టెంబరులో ఆక్రమణలు తొలగించినప్పుడు ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయి. రెవెన్యూ, గ్రామ రికార్డులు, చెరువుకు సంబంధించిన సమాచారంతో ఆక్రమణలను తొలగించే పనిని హైడ్రా చేపట్టింది. చెరువలోకి జరిగి ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన 16 వ్యాపార షెడ్డులను హైడ్రా తొలగించింది. చెరువులో పోసిన నిర్మాణ వ్యర్థాలతో పాటు దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించడమే కాకుండా.. 3 మీటర్లకు పైగా మట్టిని కూడా తొలగించింది. అప్పుడు కాని దుర్గంధం దూరమవ్వలేదు. ఇప్పుడు చెరువు విస్తీర్ణం దాదాపు రెట్టింపు అయ్యింది. 16 ఎకరాలకు కుంచించుకుపోయిన చెరువు 30 ఎకరాలకు విస్తరించుకుంది. . కూకట్‌పల్లి నల్లచెరువును హైడ్రా అభివృద్ధి చేసిన తర్వాత అక్కడి పరిసరాలు ఆహ్లాదంగా మారాయి.

ఉన్నత చదువుల కోసం వచ్చి..డ్రగ్స్ దందా

-ఇద్దరు విదేశీయులు అరెస్టు
-రూ.25లక్షల విలువైన 150 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ స్వాధీనం

అత్తాపూర్ మార్చి 4, ప్రభాతవార్త : విదేశాల నుండి ఉన్నత చదువుల కోసం స్టడీ వీసాపైన దేశానికి వచ్చిన యువకులు డ్రగ్ పెడ్లర్లుగా మారి డ్రగ్స్ దందాకు తెరలేపారు.ఇద్దరు విదేశీ యువకులను నార్కొటిక్,రాజేంద్రనగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్‌తో అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసిపి శ్రీనివాస్, సీఐ ముత్తు యాదవ్ లతో కలిసి డిసిపి శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు.ఓమన్ దేశానికి చెందిన మహమ్మద్ అబ్దూరాబు విద్యార్థి వీసాపై 2009లో దేశానికి వచ్చి పూణేలో ఉన్నాడు. భరత్ కాలేజీలో బీసిఎ కోర్సులో చేరి అది మధ్యలో వదిలేశాడు.2011లో అతను హైదరాబాద్ కు మక్కం మార్చాడు నగరంలో సిక్కిం మణిపాల్ విశ్వవిద్యాలయంలో చేరి మధ్యలో వదిలేసి 2012 తిరిగి ఓమెన్ దేశానికి వెళ్లిపోయాడు.మళ్ళీ 2015లో విద్యార్థి వీసాపై హైదరాబాద్ కు వచ్చిన అతను పాస్ పోర్టు గడువు ముగిసిన నగరంలో ఉంటూ ఢిల్లీలో ఉంటున్న పాలస్తినియన్‌కు చెందిన సయిద్ అలీ మహమ్మద్ అల్ కఫ్రీ ద్వారా చిడితో పరిచయం ఏర్పడ్డి డ్రగ్స్ దందా సాగిస్తున్నాడు.ఇతను ఆరు కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు.పాలాస్తీనకు చెందిన మరో యువకుడు హసన్ 2016 లో విద్యార్థి వీసాపై దేశానికి వచ్చి కర్ణాటక కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్ సైన్స్ లో బీసీఏ కోర్స్ అభ్యసించారు. కోవిడ్ కారణంగా స్వదేశానికి వెళ్ళిపోయాడు. 2022లో తిరిగి బిజినెస్ ఈ విసా పై ఢిల్లీలోకి ప్రవేశించారు. నవంబర్‌లో యాలహంక న్యూ టౌన్ పోలీసులు అతని డ్రగ్స్ కేసులో అరెస్టు చేశారు. జైలో ఉన్న సమయంలో ఓమెన్ దేశస్థుడు అబ్దురాబ్‌తో పరిచయం ఏర్పడింది.బయటికి వచ్చిన అతను పలు ఉద్యోగాలు చేయడంతో పాటు హోటల్ బిజినెస్ పెట్టి నష్టపోయాడు. సులువుగా డబ్బులు సపాదించాలని ఆశతో ఫేస్‌బుక్ ద్వారా అబ్దురాబ్ మహమ్మద్ తో మళ్లి సంబంధాన్ని కొనసాగిస్తూ ఇద్దరు కలిసి డ్రగ్స్ దందా విక్రయాలకు తెరలేపారు. వారు బేంగళూరులో ఓ నజిరియన్ నుండి డ్రగ్స్ కొనుగోలులో చేసి నగరంలో విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా పక్క సమాచారంతో మంగళవారం రాజేంద్రనగర్ పోలీసులతో కలిసి హైదరాబాద్ నార్కోటి ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ బృందం సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి అరంఘర్‌లో డ్రగ్ సప్లై చేస్తున్న యువకులను పట్టుకొని 150 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌తో పాటు ఒక కత్తి మొబైల్ ఫోన్‌లో స్వాధీనం చేసుకొని మరిన్ని వివరాల కోసం దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. డ్రగ్స్ విలువ రూపాయలు 25 లక్షలు ఉంటుందని తెలిపారు.యువత,విద్యార్థుల డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎవరైనా మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఆశ్రయ ఆకృతి సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి
-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన దాసరి తదితరులు

హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:

ఆశ్రయ అకృతి సంస్థ ద్వారా వినికిడి లోపంగల పిల్లలకు అందిస్తున్న సేవలు గ్రామీణ ప్రాంతాలలో కూడా విస్తరించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం శ్రీనగర్ కాలనీలోగల ఆశ్రయ ఆకృతి సంస్థను అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ పిల్లలలో వినికిడి లోపాన్ని తొందరగా గుర్తించడం, ప్రారంభ దశలోనే జోక్యం చేసుకోవడం పిల్లల భాష, మాట, ఆత్మవిశ్వాసం ఎంతటి మార్పును తీసుకువస్తుందో కలెక్టర్ వివరించారు. ఈ సేవా కార్యక్రమాలు కేవలం పట్టణ ప్రాంతాలకే కాకుండా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలకు కూడా మరింత విస్తరించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ, వినికిడి లోపం ఉన్న ప్రతి బిడ్డకు చేరుకునే దిశగా తన పూర్తి సహకారం ఉంటుందని, ముఖ్యంగా స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున మొబైల్ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వినికిడి లోపం ఉన్న పిల్లలను గుర్తించి లోపం ఉన్న పిల్లలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. దివ్యాంగ పిల్లల సంక్షేమం కోసం పనిచేస్తున్న సంస్థలకు ఆర్థిక, సహాయం అందిస్తున్న దాతలు , దాతృత్వ సంస్థలను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. అలాగే పిల్లలకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధనను అందిస్తున్న తీరుపట్ల సంతృప్తిని వ్యక్తపరిచారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడిన కలెక్టర్ తమ పిల్లల విద్య మరియు అభివృద్ధికి నిరంతరం ప్రోత్సాహం అందించడం జరుగుతుందని అన్నారు. పిల్లలలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ఆశ్రయ అకృతి సేవలను, దాతలను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. సంస్థ నిర్వాహకులు డి పీ కే బాబు, దాతలలతో కలసి పిల్లలకు వినికిడి యంత్రాలను అందచేశారు. ఈకార్యక్రమంలో శశి రెడ్డి,నితిన్ శర్మ, ప్రసాద్ , ఏడి దివ్యాంగుల సంక్షేమ శాఖ రాజేందర్, డాక్టర్ గీష్మా, డాక్టర్ అమృత, విద్యార్థుల తల్లిదండ్రులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
-హైడ్రా కమిషనర్ రంగనాథ్

అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:

వేసవి కాలం అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. బాచుపల్లి ప్రధాన రహదారిలో మంగళవారం రాత్రి అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఫర్నీచర్ దుకాణాలను బుధవారం పరిశీలించి అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర షార్ట సర్క్యూట్ జరిగి నిప్పు రవ్వలు రాలాయని.. అవి ఫర్నీచర్ దుకాణాలకు అంటుకుని మంటలంటాయని అక్కడి షాపుల నిర్వాహకులు తెలిపారు. పైన కరెంటు తీగలు వెళ్తున్నాయని.. అందులో ఒక తీగ తెగి మంటలంటుకున్నాయని మరో దుకాణ నిర్వాహకుడు తెలిపారు. కారణాలు ఏవైనా.. వేసవి కాలం ఆరంభమైంది.. అగ్ని ప్రమాదాల పట్ల ఎంతో అప్రమత్తత అవసరమని అన్నారు. అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉండే అవకాశాలపై అవగాహన ఉండడం.. వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవడం అందరూ అలవర్చుకోవాలని సూచించారు. తనిఖీలు చేసినంత మాత్రాన అగ్ని ప్రమాదాలను నియంత్రించలేమని.. ఫైర్ సేఫ్టీ నార్మ్స్ అందరూ పాటించినప్పుడే ఫలితాలుంటాయని చెప్పారు. ఎన్నో ఏళ్ల కష్టపడి సంపాదించుకున్న ఆస్తులు ఒక్క ప్రమాదంతో బూడిదౌతున్నాయని ఇక్కడ కూడా ఒక్కో దుకాణంలో రూ. 25 లక్షలకు పైగా ఫర్నీచర్ ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. 22 షాపులకు పైగా బూడిదయ్యాయి. నష్టపరిహారం రెవెన్యూ విభాగం చూస్తుందని.. ప్రమాదాలు మున్ముంద జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. తనిఖీలతో పాటు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం కూడా హైడ్రాకు కట్టపెట్టాలని ప్రభుత్వానికి నివేదించామని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే కొంతమంది ఇక్కడ నివాసం ఉంటున్నాయని.. గ్యాస్ సిలిండర్లు కూడా పేలాయని.. ఇవన్నీ ప్రమాదానికి కారణాలే అని పేర్కొన్నారు.

బయో మెడికల్ వ్యర్థాలు మున్సిపల్ వ్యర్థాలతో కలపొద్దు

-ఈవేస్ట్, బయోమెడికల్ వ్యర్థాలు వందశాతం సేకరించాలి
-నిబంధనలు ఉల్లంఘిస్తే బాధ్యులపై కఠిన చర్యలు
-జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:

గ్రేటర్‌లో వంద శాతంఈవేస్ట్, బయోమెడికల్ వ్యర్థాల సేకరణ చేపట్టేలా చర్యలు చేపట్టాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాలను ఎట్టిపరిస్థితుల్లోనూ మున్సిపల్ వ్యర్థాలతో కలుపొద్దనీ నిబంధనలను ఉల్లంఘిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈమేరకు బుధవారం క్యూర్ పరిధిలోని జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, కార్పొరేషన్ లలోశాస్త్రీయ వ్యర్థాల నిర్వహణను బలోపేతం చేసే దిశగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈవేస్ట్ రీసైక్లర్లు, బయోమెడికల్ వ్యర్థాల శుద్ధి సంస్థలు, సిఎస్ఆర్ భాగస్వాములతో జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బయోమెడికల్ వ్యర్థాల సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. నిబంధనల ప్రకారం వ్యర్థాలను సేకరించని సంస్థలపై నోటీసులు జారీ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రులు, ఆరోగ్య సంస్థలు నిర్దేశిత నియమాలు, యూజర్ ఛార్జీలు పాటించేలా ఏఎంఓహెచ్‌లతో సమన్వయం చేస్తామని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా మార్చేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రతి సర్కిల్‌లో ప్రత్యేక సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలు స్వచ్ఛందంగా ఈవేస్ట్ ఇచ్చేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదనంగా ప్రతి శనివారం, ఆదివారం క్యూర్ పరిధిలోని 300 వార్డుల్లో వార్డు స్థాయి సేకరణ డ్రైవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. సంస్థలు ఆయా

సమావేశంలో మాట్లాడుతున్న జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఎంఎంసి కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి తదితరులు

సర్కిళ్లు, వార్డులతో భాగస్వామ్యం చేసుకుని సేకరణ కేంద్రాల్లో ప్రతినిధులను నియమించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు కూపన్లు, నగదు ప్రోత్సాహకాలు ఇవ్వాలని ప్రోత్సహించారు. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ (శానిటేషన్) రవి కిరణ్ మాట్లాడుతూ సేకరణకు అవసరమైన మౌలిక వసతులు జీహెచ్ఎంసీ అందిస్తుందని, అయితే ధరలు, చెల్లింపులు, ప్రోత్సాహకాలు పూర్తిగా సంస్థల పరిధిలోనే ఉంటాయని స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు సంస్థలు యూపీఐ లేదా నగదు రూపంలో ప్రత్యక్ష చెల్లింపులకు అంగీకరించగా, మరికొన్ని సంస్థలు సిఎస్ఆర్ కింద రిడీమబుల్ కూపన్లు అందించేందుకు ముందుకొచ్చాయి. ఈవేస్ట్ ఉన్న ఇళ్ల వివరాలను రిటైల్ వ్యాపారులతో పంచుకుంటే, డోర్ టు డోర్ సేకరణకు సమన్వయం చేస్తామని తెలిపారు.ఈసమావేశం లో జీహెచ్ఎంసీ హెల్త్ అదనపు కమిషనర్ ప్రియాంక అల,శానిటేషన్ అదనపు కమిషనర్ లు రవి కిరణ్, రఘు ప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సృజన శ్రీ,ఈవేస్ట్ రీసైకిల్, హ్యాండ్లింగ్ సంస్థలు, బయో మెడికల్ హ్యాండ్లింగ్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మనువరాళ్లతో కలిసి హోళి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్

హోళి వేడుకల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్‌యాదవ్

భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతరకు ఆహ్వానం...

శ్రీనివాసరావును జాతరకు ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 4, ప్రభాతవార్త
కూకట్‌పల్లిలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ జాతర సందర్భంగా వేడుకలకు రావాలని ఆలయ కమిటీ వారు బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. శ్రీనివాసరావు (తులసి)ని కలిసి ఆహ్వానించారు. ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ వేడుకలకు హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు అంకనపల్లి రాజులు, సంతోష్ యాదవ్, చైతన్య యాదవ్ తదితరులు ఆహ్వాన పత్రిక అందజేసినారు.

అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కొంతం దీపిక

శివాజీ నగర్‌లో రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న మాజీ కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, మార్చి 4 ప్రభాతవార్త:
నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు పనులను వేగవంతం చేయాలని మోండా డివిజన్ మాజీ కార్పోరేటర్ కొంతం దీపి తెలిపారు. బుధవారం ఆమె మోండా డివిజన్ శివాజీ నగర్‌లో పెరుమాల్ దేవాలయంలో సమీపంలో కొనసాగుతున్న రోడ్డు పనులను పర్యవేక్షించి ఇంజనీర్లకు, కాంట్రాక్టర్లకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిత్తూ, ప్రశాంత్, రఘు, చిన్న వీరయ్య, రాహుల్, సాయి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

12న డప్పు కళాకారులచే ఢిల్లీలో మహాధర్నా

రిజర్వేషన్‌లు, ఆర్‌బిఐ ప్రదాత అంబేద్కర్ : వివేక్ వెంకటస్వామి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర మంత్రి జి.వివేక్ వెంకటస్వామి

సైఫాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) స్ఫూర్తి ప్రదాత డా.బి.ఆర్. అంబేద్కర్ ఫోటొను కరెన్సీ నోట్లపైన ముద్రించాలని ఈ నెల 12న ఢిల్లీలో దండోరాకి చెందిన వందలాది మంది డప్పు కళాకారులతో 'చలో ఢిల్లీ' పేరిట 'మహ ధర్నా' నిర్వహిస్తున్నామని అంబేద్కర్ ఫోటొ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డా.జేరిపోతుల పరుశురామ్ తెలిపారు. ఈ మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ సాధనకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ అంశాన్ని సిఎం దృష్టికి తీసుకువెళ్ళి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయిస్తానని మంత్రి చెప్పారు. అణగారిన వర్గాల ప్రజలకు ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగిందని, రిజర్వేషన్‌ల ద్వారా గ్రామపంచాయితీ నుంచి పార్లమెంట్ వరకు ఎన్నుకోబడుతున్నారంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. ఆర్‌బిఐ ఏర్పాటు చేసి, బ్యాంక్‌లను నెలకోల్పడానికి అంబేద్కరే కారణమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వైరపాక బెంజిమెన్, బాకి రాజశేఖర్, బి.సుప్రదీప్, గ్యార యాకన్న, బొల్లి స్వామి, బి.మధు తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న పలువురు ప్రముఖులు

చార్మినార్ నియోజకవర్గం మూసాబౌలిలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ

చార్మినార్, మార్చి 4 ప్రభాతవార్త : రంజాన్ మాసం సందర్భంగా చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్ ఆధ్వర్యంలో మూసాబౌలిలో ఇఫ్తార్ విందు జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ, హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లా, కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఎస్ఐ సస్పెండ్

సైదాబాద్, మార్చి 4 ప్రభాతవార్త:
విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణల నేపథ్యంలో ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ వెంకటేష్‌ను సస్పెండ్ చేస్తూ నగర పోలీస్ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. పోలీసు శాఖ నిబంధనలు, ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేయడం, క్రమశిక్షణా రాహిత్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని సదరు ఎస్ఐని సస్పెండ్ చేసినట్లు తెలుస్తుంది. కీలకమైన డ్యూటీలు, సమావేశాలకు కూడా రాకపోవడంతో పాటు ఇతర ఆరోపణల నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్ఐ వెంకటేష్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎస్ఐ వెంకటేష్‌పై శాఖా పరమైన విచారణకు ఆదేశాలు జారీ చేశారు.

జూబ్లీహిల్స్‌లో వ్యాయామం చేస్తూ మృతి

జూబ్లీహిల్స్, మార్చి 6, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ లోని ఒక జిమ్‌లో వ్యాయామం చేస్తుండగా ఒకరు గుండెపోటుతో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లా కుసుమాంచి మండలం జుజ్జులరావుపేట గ్రామానికి చెందిన నాగండ్ల అనిల్ చౌదరి (51) మాధాపూర్ గుట్టల బేగంపేటలోని సాయి సైబర్ గ్రాండ్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నెల 3న ఉదయం 11:57 గంటల సమయంలో రోడ్ నెం.36లోని ఎన్ఫో జిమ్‌లో వ్యాయామం పూర్తి చేసుకున్న అనంతరం వాష్‌రూమ్‌కు వెళ్లిన అనిల్ చౌదరి అక్కడ అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. జిమ్ సిబ్బంది గమనించి వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి, సీపీఆర్ నిర్వహించారు. ఆయన స్పందించకపోవడంతో వైద్యులు గుండెపోటుతో మరణించినట్లు నిర్ధారించారు. ఈ విషయమై మృతుడి బంధువు నాగండ్ల ఉదయ్ కుమార్ ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతిపై ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

బోర్డు మెంబర్ బానుక నర్మధ ఇంట్లో హోలీ సందడి

బోయిన్‌పల్లిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

కుటుంబ సభ్యులతో హోలీ సంబురాలలో పాల్గొన్న వడ్డేపల్లి

పురానాపూల్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువతి, యువకులు

ఘనంగా హోలీ వేడుకలు

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్‌లో హోలీ వేడుకల్లో పాల్గొన్న వాకర్స్ ప్రతినిధులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త తదితరులు

కుత్బుల్లాపూర్ పద్మానగర్‌లో భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

జీహెచ్ఎంసీ కార్మికులతో కలిసి హోళి వేడుకల్లో మాజీ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్.

బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి.

కుమ్మరివాడి శ్రీ కనకదుర్గ దేవాలయం వద్ద రంగులు చల్లుకుంటున్న యువకులు

బండ్లగూడ జాగీర్ డివిజన్‌లో హోలీ సంబరాలు జరుపుకుంటున్న బిజెపి అధ్యక్షులు మహేష్ యాదవ్, నాయకులు మల్లారెడ్డి, నరేష్ యాదవ్, అభినయ్‌గౌడ్ తదితరుల దృశ్యం.

ప్రజల భద్రతే పోలీసుల ప్రాథమిక విధి : డిసిపి చంద్రమోహన్

-మాసబ్ ట్యాంక్ హాకీ గ్రౌండ్‌లో గోల్కొండ జోన్ పోలీసుల మొబిలైజేషన్ డ్రిల్

మాసబ్ ట్యాంక్ హాకీ గ్రౌండ్ లో జరిగిన మొబిలైజేషన్ డ్రిల్ కార్యక్రమంలో పాల్గొన్న గోల్కొండ జోన్ డిసిపి జి. చంద్రమోహన్.

మెహిదీపట్నం, మార్చి 04, ప్రభాతవార్త : ప్రజల భద్రత పోలీసుల ప్రాథమిక విధి అని గోల్కొండ జోన్ డిసిపి జి. చంద్రమోహన్ అన్నారు. క్లిష్ట సమయాల్లో ఏ క్షణంలోనైనా బలగాలు మోహరించడం చాలా కీలకమని తెలిపారు. సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనర్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి మాసబ్ ట్యాంక్ హాకీ గ్రౌండ్ లో గోల్కొండ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో మొబిలైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోల్కొండ జోన్ డిసిపి జి.చంద్రమోహన్ హాజరై మాట్లాడారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు లేదా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు అది తక్కువ సమయంలో సిబ్బంది అందరూ నిర్ణీత ప్రదేశానికి ఎలా చేరుకోవాలో వివరించడానికి ఇలాంటి ఫుల్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు యంత్రాగం వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి డ్రిల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. హోంగార్డుల నుండి ఏసీపీల వరకు ప్రతి ఒక్కరు ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ...తమకు కేటాయించిన బాధ్యతలను జోనల్ కంట్రోల్ రూమ్ సమన్వయం చేసుకుంటూ ఎలా అమలు చేయాలో సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు అలుపెరగని కృషి చేస్తున్న గోల్కొండ జోన్ పోలీసులను ఆయన అభినందించారు. అనంతరం అత్యవసర సమయాల్లో అవసరమయ్యే పబ్లిక్ అడ్రస్ సిస్టం, అల్లర్ల నియంత్రణ, పరికరాలు ఫైర్ బాల్స్ వంటి సామాగ్రి పనితీరును మరియు లభ్యతను తనిఖీ చేశారు. అర్ధరాత్రి సమయంలో మాసబ్ ట్యాంక్ హాకీ గ్రౌండ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రత ఏర్పాట్లను మరియు పోలీసు బలగాల అప్రమత్తతను డిసిపి స్వయంగా పర్యవేక్షించారు. కార్యక్రమంలో గోల్కొండ జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో నుండి హోంగార్డు స్థాయి నుండి ఏసీపీ స్థాయి అధికారులతో పాటు 650 మంది సిబ్బంది పాల్గొన్నారు.

చార్మినార్ వద్ద బాల్య వివాహ విముక్తి రథయాత్ర ప్రారంభం

చార్మినార్ వద్ద బాల్య వివాహ విముక్తి రథయాత్రలో పాల్గొన్న డిఎల్ఎస్ఏ సెక్రటరీ, జడ్జి పి.అరుణ కుమారి

చార్మినార్, మార్చి 4 ప్రభాతవార్త : బాల్య వివాహాలపై ప్రజలలో చైతన్యం కల్పించటానికి బుధవారం చార్మినార్ వద్ద అశ్రిత స్వచ్ఛంధ సంస్థ, జస్ట్ ఫర్ రైట్స్ సహకారంతో ఏర్పాటు చేసిన బాల్య వివాహ విముక్తి రథ యాత్రను హైదరాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ జడ్జీ పి.అరుణ కుమారి జెండా ఊపి ప్రారంభించారు. చార్మినార్ నుంచి ప్రారంభమైన బాల్య వివాహ విముక్తి రథ యాత్ర గుల్జారాహౌస్‌తో పాటు పలు ప్రాంతాలలో కొనసాగింది. చార్మినార్ వద్ద బాల్య వివాహాలపై ప్రజలలో అవగాహన కల్పించటానికి సంబంధించిన బ్రోచర్‌ను జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ జడ్జీ పి.అరుణ కుమారి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, ప్రజలలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించటం వల్ల బాల్య వివాహాలు తగ్గుతున్నాయని తెలిపారు. పిల్లలు బాగా అభివృద్ధిలోకి వస్తేనే దేశం కూడ అభివృద్ధి చెందుతుందని, పిల్లలు ఎదుగుతూ అన్ని రంగాలలో కూడ చురుకుగా పాల్గొనాలని ఆమె తెలియజేశారు. 21 సంవత్సరాలు కంటె తక్కువ వయస్సు ఉన్న అబ్బాయిలు, 18 సంవత్సరాలు కంటే తక్కువ వయస్సు కలిగిన అమ్మాయిల వివాహాలు చట్టరీత్యా నేరమవుతుందని, ప్రస్తుతం జీవితంలో బాగా స్థిర పడిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని నిర్ణయానికి వస్తున్నారని ఆమె తెలిపారు. హైదరాబాద్ జిల్లా పిల్లల రక్షణ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సరం హైదరాబాద్ జిల్లాలో ఇరవై రెండు బాల్య వివాహాలు, ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలలో ఇంత వరకు ఐదు బాల్య వివాహాలు జరిగాయని తెలియజేశారు. పాతబస్తీలో బాల్య వివాహాలు జరుగుతున్నాయని, పన్నెండు బాల్య వివాహాలకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగిందని ఆయన తెలిపారు. అశ్రిత స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త్ భారత్ వంద రోజుల ప్రచారంలో భాగంగా జిల్లాలో బాల్య వివాహ విముక్తి రథయాత్రను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంఛార్జి కె.వెంకటేష్, పిఐఏసి అధికారి విజయ్ భాస్కర్, జాతీయ రెయిన్‌బో అశ్రితసంస్థ ప్రొగ్రాం అధికారి అరుణమయి, డైరెక్టర్ నాగరాజు, మేనేజర్ వి.పర్వతాలు, సీనియర్ టిడిపి నాయకులు బి.శ్యాంసుందర్, జీవిత, శ్రావణి, మధుతో పాటు అశ్రిత సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈ నెల 8వ తేదీ వరకు కొనసాగనున్న బాల్య వివాహ విముక్తి రథయాత్ర గ్రామాలు, పట్టణాలలోని ప్రజను చైతన్య వంతం చేస్తుంది.

మహిళలు ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి : సూర్యోదయ ఫౌండేషన్ డా.సురేఖరెడ్డి

వివిధ రంగాల్లో రాణించిన మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త: మహిళలు ముఖ్యంగా తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, అ ప్పుడే కుటుంబం తర్వాత సమాజం బాగుపడుతుందని సూర్యోదయ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ సురేఖ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హోటల్లో ఆర్ టి ఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. సురేఖ రెడ్డి మాట్లాడుతూ మహిళలు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయి ప్రసాద్ రావు మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మోనిక మాట్లాడుతూ కుటుంబంలో మహిళ చదువు ఆ ఇంటికి వెలుగు అని పేర్కొన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు శాలువతో సన్మానించి, మెమొటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి 50 మంది సీనియర్ సిటిజన్ల కమిటీకి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ తీర్మానించింది. విదేశాల తరహాలో సీనియర్ సిటిజనులకు సహాయపడే విద్యార్థులకు క్రెడిట్ పాయింట్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సౌత్ ఇండియా చీఫ్ అడ్వైజర్ అజయ్ కుమార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎం పోచయ్య, మహిళా విభాగ ప్రెసిడెంట్ రోజా రాణి, డాక్టర్స్ ప్రెసిడెంట్ శరత్ కుమార్, జనరల్ సెక్రెటరీ వెంకట నరసింహారెడ్డి, కోఆర్డినేటర్ ఏ సాయి వెంకట్రావు, నేషనల్ ప్రెసిడెంట్ కామేష్ గాడి, సౌత్ ఇండియా చైర్మన్ ఆల్ఫా కృష్ణ, సభ్యులు వినోద్ కుమార్, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, శ్రీను, సుబ్బు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చడం వల్లే చేరికలు : ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



మహిళలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రేమ కుమార్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 4, ప్రభాతవార్త
జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు సమాజ సేవ కార్యక్రమాలు నచ్చడం వల్లే పలువురు తమ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని సైబరాబాద్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. కెపిహెచ్‌బి కాలనీలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు పవన్ నాయుడు ఆధ్వర్యంలో సైబరాబాద్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సమక్షంలో కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ గాయత్రి నగర్ డివిజన్ నుండి 31 మంది మహిళలు ఉద్యమి క్రియాశీలక సభ్యత్వంలో నమోదు చేసుకొని జనసేన పార్టీలోకి అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా వారికి ప్రేమకుమార్ పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు, సమాజ సేవ పట్ల ఆయనకున్న అంకితభావం అనేక మందిని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కూకట్‌పల్లి జోన్ కో ఆర్డినేటర్లు మండలి దయాకర్, కొల్లా శంకర్, మండలి అనిల్, అడక్ కమిటీ సభ్యులు అనిత గాలి, వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, రణదీప్, యోగేష్, జాల రవి, తుంగల రా మారావు పాల్గొన్నారు.

మాదిగ జాతిపై ప్రొఫెసర్ కాశీం కుట్రలు చేస్తున్నారు : ఎంఎస్ఎఫ్

మాట్లాడుతున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

తార్నాక, మార్చి 4 ప్రభాతవార్త : మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్ రెడ్డి దగ్గర ప్రొఫెసర్ కాశీం తాకట్టు పెడుతున్నారని ఎంఎస్ఎఫ్ నాయకులు ఆరోపించారు. మాదిగ ఉద్యోగుల పేరు మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేయబోతున్న సన్మాన కార్యక్రమం పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి, ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఎట్లాంటి సంబంధం లేదని నాయకులు పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి డా.కొమ్ము శేఖర్ మాదిగలు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎంతో మంది మాదిగ జాతి బిడ్డలు అనేక త్యాగాలకు వెనకాడకుండా ప్రాణ త్యాగాలు, జైలు జీవితాలు, లాఠీ దెబ్బలు, కుటుంబాలను జీవితాలను పణంగా పెట్టి సుదీర్ఘ పోరాటంతో సాధించుకున్నది ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అన్నారు. ఎ పాలకునీ దయ దాక్షిణ్యాలతో ఎస్సీ వర్గీకరణ రాలేదని ఎమ్మార్పీఎస్ పోరాటంతో సాధించుకున్నదన్నారు. వర్గీకరణ చేసిందు అని మాదిగ ఉద్యోగుల పేరుమీద రేవంత్ రెడ్డికి చేయాలనుకుంటున్న సన్మాన కార్యక్రమం ముమ్మాటికి కొంతమంది స్వార్థపూరిత ఆలోచన మాత్రమే అవుతోందన్నారు. ఆ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగకి, మాదిగ దండోరా ఉద్యమానికి గాని, మాదిగ ఉద్యోగస్తులకు గాని ఎలాంటి సంబంధం లేన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జనపాల మహేష్ మాదిగ, రాష్ట్ర నాయకులు ఎడవెల్లి అజయ్ మాదిగ, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు దావు ఆదిత్య మాదిగ, హరి ప్రసాద్ మాదిగ, నంబి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా హోలీ పండుగ

-బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే ముఠా గోపాల్

హోళీ వేడుకలలో పాల్గొన్న హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

ముషీరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త: మతసామరస్యానికి ప్రతీకగా హోళీ పండుగ నిలుస్తుందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం హోళీ పండుగ సందర్భంగా ఇందిరాపార్కులో ఇందిరాపార్కు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలసి రంగులు చల్లుకుని, నృత్యాలతో, కోలాటాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ, ముఠా గోపాల్ మాట్లాడుతూ హోళీ పండుగ వయసుతో సంబంధం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంతోషంగా, ఐకమత్యంతో జరుపుకుంటామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్‌ముదిరాజ్, ఉపాధ్యక్షులు ప్రభాకర్ యాదవ్, తాటి శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, సంయుక్త కార్యదర్శులు రమేష్‌గుప్తా, బి.నరేందర్, కోశాధికార గాజుల శంకర్, కార్యనిర్వాహక కార్యదర్శులు మెట్టుసాయిరెడ్డి, బి.చందర్, కోఆర్డినేటర్లు బి.సరోజిని, ఆర్.కె.శ్రీనివాస్ ముదిరాజ్, అశోక్‌చంద్‌జైన్, క్రీడల సెక్రటరీలు డాక్టర్ ఎస్.సోమేష్, ఎన్.లక్ష్మీసామ్రాజ్యం, వాకర్స్ అసోసియషన్ ప్రతినిధులు కిషన్‌గౌడ్, శ్రీరామ్, పందరి రాజు, శేరుపల్లి గణేష్, సంగిశెట్టి శ్రీధర్‌రాజ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై ప్రత్యేక కార్యాచరణ



స్వీట్‌హౌస్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట, మార్చి 4, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు యాక్షన్ ప్లాన్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రజాపాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు అదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 6వ తేదీ నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు నిర్వహించే ప్రజాపాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంపై నర్కి పుల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో బుధవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల పాటు నిర్వహించనున్న ప్రజాపాలనపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో చార్మినార్, సంతోష్ నగర్, మూసా రం బాగ్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్‌లు సరిత, మంగ తయా రు, భాస్కర్ రెడ్డి, పారిశుధ్య విభాగం డీఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హోటళ్లు, స్వీట్‌హౌస్‌లలో తనిఖీలు...

శుచి, శుభ్రత పాటించకుండా నిల్వ చేసిన హానికరమైన ఆహార పదార్థాలు విక్రయించే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి హోటళ్లు, స్వీట్ హౌస్ నిర్వాహకులకు స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం అధికారులతో కలిసి సంతోష్‌నగర్ పరిధిలోని హోటళ్లు, స్వీట్ హౌస్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రేడ్ లైసెన్సులు, కిచెన్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై నిర్వాహకులను ప్రశ్నించారు. అనంతరం జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యాపారి ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.

కెపిహెచ్‌బిలో స్పా సెంటర్లపై దాడులు...20 మంది అరెస్ట్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 4, ప్రభాతవార్త
కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్పా సెంటర్లపై బుధవారం పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహించినందుకు గాను రెండు స్పా సెంటర్లపై రెండు కేసులు నమోదు చేసినట్లు కెపిహెచ్‌బి కాలనీ సీఐ రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. దాడి సందర్భంగా మొత్తం 20 మందిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు.

కెపిహెచ్‌బిలో పేకాట స్థావరంపై దాడి..ఐదుగురి అరెస్ట్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 4, ప్రభాతవార్త
కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బాలానగర్ ఎస్‌ఓటీ పోలీసులు ఆదిత్యనగర్ అడ్డగుట్టలోని ఒక ప్రైవేట్ లగ్జరీ స్టే ఇన్ గదిపై దాడి చేశారు. దాడి సందర్భంగా గదిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని కెపిహెచ్‌బి పోలీసులకు అప్పగించారు. పోలీసుల దాడిలో కెపిహెచ్‌బి కాలానికి చెందిన దేవలరాజు వెంకట శేష చలం (48), పార్వతనేని వీరభద్రరావు (47), పెడ్డినేని పవన్ కుమార్ (36), ఒబిలినేని గణేష్ (36), పార్వతనేని రాంబాబు (45) తదితరులు ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.39,010 నగదు, ఐదు మొబైల్ ఫోన్లు, ఆరు సెట్ల పేకాట కార్డులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తి విలువ సుమారు రూ.89,010/గా పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్

-45 తులాల వెండి, 3.5 గ్రాముల బంగారం సహా పలు వస్తువులు స్వాధీనం



స్వాదీనం చేసుకున్న ఆభరణాలను చూపిస్తున్న ఏసీపీ జగన్, ఇన్స్‌పెక్టర్లు మహేష్, లెనిన్ బాబు

తార్నాక, మార్చి 4 ప్రభాతవార్త :
ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 45 తులాల వెండి, 3.5 గ్రాముల బంగారం సహా పలు విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు బుధవారం ఓ.యూ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఓ.యూ ఏసీపీ జగన్ వెల్లడించారు. గత నెల 25న తార్నాకలోని రుహైనా అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న కామిరి కృష్ణ (38) ఫిర్యాదు చేశారు. జనవరి 12న కుటుంబంతో కలిసి సంక్రాంతి పండుగ కోసం స్వగ్రామమైన పెద్దపల్లికి వెళ్లి, జనవరి 25న తిరిగి నగరానికి వచ్చారు. ఫిబ్రవరి 29న సాయంత్రం ఇంటికి చేరుకున్నప్పుడు తలుపుల గడియలు పగులగొట్టి ఇల్లు దోపిడీకి గురైనట్లు గుర్తించారు. ఇంట్లోని వెండి, బంగారు ఆభరణాలు, హెచ్‌పీ ల్యాప్‌టాప్, రియల్‌మీ మొబైల్ ఫోన్, బోట్ స్పీకర్, 10 గడియారాలు, రూ.2,30,000 నగదు దొంగిలించబడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తం చోరీ జరిగిన ఆస్తి విలువ రూ.5,92,000గా అంచనా వేశారు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఓయూ పోలీసులు సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సహాయంతో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. సుర పురం హర్ష వర్ధన్ (27), డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. అతని స్నేహితుడైన సల్మాన్ ఖాన్ (37) – నిరుద్యోగి. ప్రధాన నిందితుడు హర్ష వర్ధన్‌పై గతంలో కూడా పలు చోరీ కేసులు నమోదయ్యాయి. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వెల్లడించారు.

జోనల్ కమిషనర్‌ను కలిసిన మధుసూదన్ రాజు ముదిరాజ్

కమీషనర్‌ను సత్కరిస్తున్న మధుసూదన్ రాజు

పేట్ బషీరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త
కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, కాంగ్రెస్ నాయకుడు గుమ్మడి మధుసూదన్ రాజు ముదిరాజ్ బుధవారం జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, లలిత్ కుమార్‌లను కలిశారు. జీడిమెట్ల 132వ డివిజన్‌కు చెందిన ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని జోనల్ కమిషనర్‌ను విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

ఐడియా వెబ్‌సైట్‌ను ప్రారంభించిన వర్సిటీ వీసి ఘంటా చక్రపాణి

జూబ్లీహిల్స్, మార్చి 4, ప్రభాతవార్త:
డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య ఘంటా చక్రపాణి ఇండియన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్(ఐడియా) వెబ్‌సైట్(ఐడియాఇండియా.నెట్)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ ఈ నెల 25, 26 తేదీలలో సరిహద్దులకు అతీతంగా సరికొత్త దిశలో సార్వత్రిక విద్య అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో భాగంగా దేశంలోని అన్ని ఓపెన్ యూనివర్సిటీల నుంచి విద్యావేత్తలు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐడియా అధ్యక్షులు, విశ్వవిద్యాలయ మాజీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె. సీతారామ రావు, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.ఎల్. విజయ కృష్ణా రెడ్డి, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ అధ్యాపకులు, ఐడియా ఉపాధ్యక్షులు ఆచార్య జిలాని, మానూ యూనివర్సిటీ అధ్యాపకులు ఐడియా ప్రతినిధి ప్రొ. ముస్తాక్ అహ్మద్, మాజీ రిజిస్ట్రార్ ప్రొ. సి. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మన్నే రాజు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

నిజాంపేట్, మార్చి 4, ప్రభాతవార్త
నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేశ్ యాదవ్ సమక్షంలో బుధవారం సీనియర్ నాయకులు, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మత్స్య శాఖ, కోఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల వారికీ ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ పరిణామం కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కే.ఎం గౌరీష్, లక్ష్మ రెడ్డి, రషీద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్ట పాల కృష్ణ, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్, బైరీ ప్రశాంత్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రావు, ముత్యం రెడ్డి పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌ను స్మరిస్తూ 12 నుంచి క్రికెట్ టోర్నమెంట్

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శివసేనారెడ్డి. చిత్రంలో బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్, ఉమాదేవి తదితరులు

సైఫాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్థంతిని పురస్కరించుకుని ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ నుంచి 17 వరకు క్రికెట్ టోర్నమెంట్ ఓయూలోని క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నది. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం బషీర్‌బాగ్‌లోని ఎల్‌బి స్టేడియంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ శివసేనారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ భగత్‌సింగ్ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్రను పోషించారని ఆ మహనీయుడిని స్మరిస్తూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆరు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్‌ను రాష్ట్ర యువజన క్రిడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నర్సింహ్మా, ఏమినెంట్ క్రిడాకారులు ముఖ్యఅతిధులుగా హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే యువత ఈ క్రింది నెంబర్లలో సంప్రదించాలని శ్రీకాంత్ కోరారు. 7386690103, 8885173361.

హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

తుకారాంగేట్ హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట,మార్చి 4 ప్రభాతవార్త:
హోలీ పండుగ మనందరి జీవితాల్లో కొత్త రంగులు అద్దుతుందని, బంధు మిత్రులతో,సాటి వారితో ఆనందం పంచుకొని అందరు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం తుకారాంగేట్‌లోని ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాసానికి వందలాది మంది కార్యకర్తలు,నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకు రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన బద్రినాథ్ యాదవ్,సి.సంతోష్ యాదవ్, ఆర్.డి.నాగేశ్ యాదవ్, పి.నర్సింగ్ రావ్,^.వి.గణేష్, మల్లేష్, వేణుగోపాల్ చారి, గణేష్ దేవాలయం చైర్మన్ ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బోయిన్పల్లిలో . . .

బోయిన్‌పల్లిలోని మల్లారెడ్డి గార్డెన్‌లో మహవీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ సంబరాల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.గణేష్ ముఖ్య అతిథిగా హాజరై హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి : తలసాని శ్రీనివాస్ యాదవ్

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న తలసాని

సంజీవరెడ్డి నగర్, మార్చి 4, ప్రభాతవార్త:
అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యం అందించే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదలైన రూ.5.60 లక్షల ఆర్థిక సహాయం మంజూరు పత్రాలను (ఎల్‌ఓసీలు) అందజేశారు. సనత్ నగర్ డివిజన్ ఎస్‌ఆర్‌టికి చెందిన అజయ్ చౌహాన్‌కు రూ.3.50 లక్షలు, బేగంపేట డివిజన్ భగవంతాపూర్‌కు చెందిన శ్రీనివాస్ రెడ్డికి రూ.1 లక్ష, బన్సీలాల్‌పేట్ డివిజన్ మేకలమండికి చెందిన సుశీలకు రూ.1.10 లక్షలు మంజూరు కాగా, పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెరుగైన వైద్యం అందించడంలో ఆలస్యం చేస్తే తీరని నష్టం జరుగుతుందని అన్నారు. సకాలంలో నాణ్యమైన చికిత్స పొందేలా చూడాలని, అందుకు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే అనేక మంది ఈ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొంది మెరుగైన చికిత్స పొందినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి సహాయనిధి ప్రయోజనాలను ప్రజలకు తెలియజేసి అవసరమైన వారు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు శ్రీహరి, రాజేష్ ముదిరాజ్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో 13 ఎకరాల లావణి ప్రభుత్వ భూమికి రూ.5 కోట్ల టోకెన్? : ఆకుల సతీష్ ఆరోపణలు

ఎమ్మార్వో వాణిరెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్న సతీష్

నిజాంపేట్, మార్చి 4, ప్రభాతవార్త
నిజాంపేట్ గ్రామం సర్వే నెంబర్లు 233/21, 22, 23, 24, 25, 26, 27లలో ఉన్న దాదాపు 15 ఎకరాల ప్రభుత్వ లావణి భూమిపై భారీ అక్రమాల ప్రయత్నం జరుగుతోందని ఆకుల సతీష్ ఆరోపించారు. ఈ విషయంపై సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో పాటు, బుధవారం బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో వాణిరెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే సర్వే నంబర్ 233/22లో సుమారు 2 ఎకరాల ప్రభుత్వ భూమిని తప్పుడు ఎన్‌ఓసీ ఆధారంగా కల్వకుంట్ల కన్నా రావు 2023లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. మిగిలిన 13 ఎకరాల ప్రభుత్వ లావణి భూమి (233/23, 24, 25, 26, 27)ను అధికార పార్టీ నేతల సహకారంతో ఇద్దరు పెద్ద బిల్డర్లు రూ.5 కోట్ల టోకెన్ అమౌంట్ చెల్లించి త్వరలో స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. సుమారు రూ.300 కోట్ల విలువైన ఈ 13 ఎకరాల ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రైవేట్ వ్యక్తులు హైకోర్టులో పలు పిటిషన్లు పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు. వెంటనే చిన్నచిన్న షెడ్లు, డబ్బాలు తొలగించాలని, ప్రభుత్వ భూమి మరింత ఆక్రమణకు గురికాకుండా హైడ్రా ద్వారా ఫెన్సింగ్ వేయాలని కోరారు. కోర్టులో సరైన కౌంటర్లు దాఖలు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని, ఈ స్థలాన్ని నిజాంపేట్ సర్కిల్ ప్రజల కోసం స్టేడియం, ప్రభుత్వ ఆసుపత్రి లేదా కాలేజీ నిర్మాణానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అరుణ్ రావు, నవీన్, రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై జరుగుతున్న వేధింపులపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి : బుర్ర రాముగౌడ్

మానవ హక్కుల కమిషన్ కార్యాలయం ఎదుట వినతి పత్రాన్ని ప్రదర్శిస్తున్న రాముగౌడ్

సైఫాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: బాసరలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జియుకెటి) లోవిద్యార్థులపై జరుగుతున్న పోలీసుల బెదిరింపులు, యాజమాన్యం వేధింపులు గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నాయని, వీటన్నింటిపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బుధవారం కమిటి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బుర్ర రాముగౌడ్ కమీషన్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాముగౌడ్ మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటిలో విద్యార్థుల ప్రాథమిక హక్కులు కాలరాయబడుతున్నాయని, కనీస సౌకర్యాల కోసం ప్రశ్నిస్తున్న విద్యార్థులను పోలీసు అధికారులు బహిరంగంగా బెదిరించడం, కేసులు పెడతామని, కెరియన్ నాశనం చేస్తామని హెచ్చరికలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులను బెదిరిస్తున్న పోలీస్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, క్యాంపస్‌లో భయాందోళనలను తొలగించి విద్యార్థులకు ప్రాణరక్షణ, విద్యా హక్కులను నిర్ధారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దర్శనం రమేష్, కొడంగల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిఎండిని కలిసిన విద్యుత్ కాంట్రాక్టర్ల అసోసియేషన్

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సియండిని కలిసిన విద్యుత్ కాంట్రాక్టర్ల అసోసియేషన్

చిక్కడపల్లి మార్చి 4, ప్రభాతవార్త : దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ నూతన సి.యం.డి.గా బాధ్యతలు చేపట్టిన జీతిన్ వి. పాటిల్‌ను బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కాంట్రాక్టర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కే. మాజిద్ నేతృత్వంలో ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం క్షేత్రస్థాయిలో విద్యుత్ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సి.యం.డి దృష్టికి తీసుకెళ్లినట్లు మాజిద్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు యాజమాన్యం నుంచి పూర్తి సహకారం కావాలని వారు కోరారు. కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం అండగా ఉంటే, విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సి.యం.డి.. త్వరలోనే అసోసియేషన్ ప్రతినిధులతో పూర్తిస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని, అన్ని సమస్యలను సమీక్షించి తగిన పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. సి.యం.డిని కలిసిన వారిలో ఏ గ్రేడ్ మాజీ సభ్యులు పి.సదానందం, ఆర్గనైజింగ్ కార్యదర్శి పర్వతాలు, అసిఫ్ ఇషాక్, నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు సత్తురి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు కనకాచారి, తరుణ్ తదితరులు ఉన్నారు.

సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది

-తెలంగాణ శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనా చారి

త్యాగరాయ గానసభలో మహిళలను సత్కరిస్తున్న తెలంగాణ శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనా చారి, కళా వి ఎస్ జానాదార్దన మూర్తి తదితరులు

చిక్కడపల్లి మార్చి 4 (ప్రభాతవార్త) : కళలు, సంస్కృతికి నిలయమైన ప్రతిష్టాత్మక చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త నిర్వహణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం గానసభ అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగింది. గానసభలోని కళా సుబ్బారావు కళావేదికపై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన మహిళామణులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి హాజరై ప్రముఖ గాయని ఆమని, సంఘసేవకురాలు శోభారాణి, శీలం ప్రభావతి లను సత్కరించి ప్రసంగించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, ప్రతి రంగంలోనూ మహిళలు తమ అద్వితీయమైన ప్రతిభతో దూసుకుపోతున్నారని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన కళా వి.ఎస్. జనార్దన్ మూర్తి మాట్లాడుతూ, మహిళలను గౌరవించడం వారి విజయాలను గుర్తించడం గానసభ సంప్రదాయమని పేర్కొన్నారు. గానసభ చేస్తున్న సామాజిక సేవలలో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన అన్ని కులాల వారికి 365 రోజులు ఉచిత కళ్యాణ వేదికను, అలాగే నిరంతర సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఉచిత కళా వేదికలను అందిస్తున్నట్లు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

తప్పిపోయిన బాలుడిని వెతికి పట్టుకున్న నార్సింగి పోలీసులు

- చెట్ల పొదల్లోకి లాక్కెళ్లిన వీధి కుక్కలు

తప్పిపోయిన మూడేళ్ల బాలుడిని వెతికి పట్టుకున్న నార్సింగి పోలీసుల దృశ్యం.

నార్సింగి, మార్చి 4 ప్రభాతవార్త : తండ్రి దగ్గర నుంచి తప్పిపోయిన మూడేళ్ల బాలుడిని నార్సింగి పోలీసులు వెతికి పట్టుకున్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు వేగంగా స్పందించిన పోలీసులు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి ఆదేశాల మేరకు 4.బృందాలుగా విడిపోయి కేవలం 10.గంటల వ్యవధిలోనే బాలుడిని ముళ్ల పొదల్లో గుర్తించి కాపాడారు. బాలుడిని వీధి కుక్కలు కరువడంతో స్వల్పంగా గాయాలయ్యాయని, చికిత్స నిమిత్తం కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. వివరాలలోకి వెళితే... సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ జెపి కాలనీకి చెందిన వడ్డె వెంకటేష్ దినసరి కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడు ఈ నెల 3.వ,తేదీన తన కుమారుడు వడ్డె అభిమన్యు(3)ను తీసుకొని గండిపేటలోని గండిమైసమ్మ ఆలయంకు వెళ్లాడు. సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో వెంకటేష్ తన ముఖం కడుక్కుంటుండగా అభిమన్యు తప్పిపోయాడు. దీంతో ఆందోళన చెందిన వెంకటేష్ తపరిసర ప్రాంతాలలో ఎంత వెతికినా ఆచూకి లభించలేదు. వెంటనే నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు బాలుడి ఆచూకిని తెలుసుకునేందుకు 3.వ,తేదీ రాత్రి నాలుగు బృందాలుగా విడిపోయి గాలించడం ప్రారంభించారు. నాలుగో తేదీన ఉదయం 6.గంటల సమయంలో గండిమైసమ్మ గుడి సమీపంలోని చెట్ల పొదల్లో బాలుడిని పోలీసులు గుర్తించారు. బాలుడిని వీధి కుక్కలు లాక్కెళ్లి కరిచిన గాయాలు కనిపించాయి. వెంటనే చికిత్స నిమిత్తం కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి, పోలీసులను ఏసీపీ రమణా గౌడ్ అభినందించారు. మా కుమారుడిని వెతికి మాకు అప్పగించన నార్సింగి పోలీసులకు జీవితాంతం రుణపడి ఉంటామని బాలుడి తల్లిదండ్రులు పేర్కొన్నారు.

ఫర్నిచర్ దుకాణాల్లో భారీ అగ్ని ప్రమాదం

-బాధితులను పరామర్శించిన నాయకులు

మంటల్లో కాలి బూడిద అవుతున్న ఫర్నిచర్ షాపులు

కొంపల్లి, మార్చి 4, ప్రభాతవార్త : బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంపేట్ సర్కిల్‌లో రోడ్డు పక్కన ఉన్న ఫర్నిచర్ దుకాణాల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు బాచుపల్లి ఎస్ హెచ్ ఓ సతీష్ కుమార్ తెలిపారు. దీనిపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు.ఆరు ఫైర్ ఇంజన్లతో కొన్ని గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 22 ఫర్నీచర్ షాపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. మరికొన్ని షాపులు పాక్షి కంగా దెబ్బతిన్నాయి. ఒక్కో ఫర్నీచర్ షాపులో సుమా రు 25 నుంచి 30 లక్షల విలువైన ఫర్నీచర్ నిల్వ ఉన్నట్లు షాపుల యజమానులు చెబుతున్నారు. దీంతో కోట్లలో ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు. దాదాపు 35 నుంచి 40 ఫర్నీచర్ షాపులకు మంటలు అంటుకున్నట్టు పోలీ సులు చెబుతున్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

బాధితులకు అండగా ఉంటాం : ఎంపీ ఈటల రాజేందర్.
బాచుపల్లిలో జరిగిన అగ్రిప్రమాద స్థలాని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పరిశీలించి బాధితులను పరామర్శించారు. కరెంటు తీగ తెగిపడటంతో వలస కార్మికుల ఇరవై ఏళ్ల కష్టం కళ్లెదుటే బూడిదవడం హృదయవిదారకమన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి బాధితులు మళ్లీ వ్యాపారం చేసుకునేలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రగతినగర్ మార్గంలో ఫర్నిచర్ దుకాణాలు కాలిపోవడంతో ఎమ్మెల్యే వివేకానంద, కార్పొరేటర్ విజయలక్ష్మి తదితరులతో కలిసి ఆయన ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

అధైర్య పడవద్దు.... ఆదుకుంటాం : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్
బాచుపల్లి ప్రధాన రహదారిలోని కేజీఆర్ కన్వెన్షన్ వద్ద గల బాచుపల్లి ప్రధాన రహదారి పక్కన గల ఫర్నిచర్ దుకాణాలలో అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంతో రోడ్డున పడ్డ ఫర్నిచర్ షాప్ బాధితులను, సంఘటన స్థలాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పరామర్శించి బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లా ఉన్నతాధికారులతో ఘటనపై చర్చించి బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టి వారిని అందుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రవికిరణ్, గాజుల సుజాత, స్థానిక నాయకులు సాంబశివరెడ్డి, శ్రీకర్ గుప్తా, ప్రదీప్, వైఎస్, కురుమూర్తి, అంజన్ కుమార్, రవీందర్ బాబు, జయరాజ్, మహిళా నాయకురాలు లలితా రెడ్డి, క్రిష్ణ మంజరి పాల్గొన్నారు.

సాహితీ సామాజిక సేవామూర్తులను గౌరవించుకోవాలి : డా. కె.వి.రమణాచారి

మాతృదేవోభవ పురస్కార గ్రహీతలతో రమణాచారి, ఓలేటి, వల్లీశ్వర్, విజయలక్ష్మి తదితర అతిథులు

రవీంద్రభారతి, మార్చి 4 ప్రభాతవార్త : సాహితీసేవతోపాటు సామాజిక సేవామూర్తులను గుర్తించి గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా పయనిస్తున్న లేఖిని సంస్థను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఎంతగానో అభినందించారు. కన్నతల్లిని తలచుకుంటూ ఆమె పేరిట మాతృదేవోభవ స్మారక పురస్కారాలు ఇవ్వడం గొప్ప మనస్సుండే స్త్రీమూర్తులకే సాధ్యమని, ఈ పురస్కారాల వేడుక కొనసాగుతూనే ఉండాలని, ఉంటాయని ఆకాంక్షించారు. ఈ పురస్కారాల సంవత్సరానికి ఒక్కసారి కాకుండా కనీసం రెండుసార్లయినా జరిపించాలని లేఖిని సంస్థ నిర్వాహకులకు సూచిస్తూ, ఇలాంటి మంచి పనులకు ఉచితంగా రవీంద్రభారతి సమావేశ మందిరం, తగు ఆర్థిక సహాయం అందించేందుకు తనవంతు కృషిచేస్తానని రమణాచారి భరోసానిచ్చారు. ఈరోజు అందిస్తున్న పురస్కారాలకు పురస్కార ప్రదాతలు ముందుకువచ్చి నేటి పూర్ణిమరోజు స్వీకర్తలకు సంపూర్ణ మానసికానందం కలిగించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, లేఖిని రచయిత్రుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన వైభవంగా జరిగిన మాతృదేవోభవ పురస్కారాల వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి గౌరవ అతిథులు వల్లీశ్వర్, సత్యవాణి, సంస్థ అధ్యక్షురాలు అత్తలూరి విజయలక్ష్మి, అల్లూరి గౌరీలక్ష్మి తదితరులతో కలిసి మాతృమూర్తుల పేరున ఆయా స్మారక పురస్కారాలను సమ్మెట ఉమాదేవి; కస్తూరి అలివేణి; కామేశ్వరి చెంగల్వల; డా. కనకదుర్గ వడ్డమాని; సత్యవతి దినవహి; మాలాకుమార్; వాడపల్లి పూర్ణకామేశ్వరి; పద్మామోహన్ దెందుకూరి; సరస్వతి; ప్రసన్న రాధిక; రామలక్ష్మి రంగాచారి, ఆచార్య మహాసముద్రం కోదండరెడ్డి దేవకీలను ఘనంగా సత్కరించి మాతృదేవోభవ పురస్కారాలు ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు.

జాతీయ భావాలు కలిగిన గొప్ప వ్యక్తి డాక్టర్ జోగేశ్వరరావు

-బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

డాక్టర్ జోగేశ్వర్ రావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు

చిక్కడపల్లి మార్చి 4 ప్రభాతవార్త : జాతీయ భావాలు కలిగిన గొప్ప వ్యక్తి , ప్రముఖ విద్యావేత్త డాక్టర్ జోగేశ్వరరావు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావు అన్నారు. బుధవారం రాంనగర్ గుండు సమీపంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రొయ్యూరు శేషసాయి తండ్రి అయిన జోగేశ్వరరావు హైదరాబాద్ సిటీ కాలేజీ మాజీ సెక్రటరీ, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ రొయ్యూరు జోగేశ్వరరావు మృతి చెందిన విషయాన్నీ తెలుసుకుని ఆయన నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శేషసాయిని , కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జోగేశ్వరరావు విద్యా రంగంలోనే కాకుండా, సామాజిక సేవా రంగంలోనూ చెరగని ముద్ర వేశారని, జాతీయవాదాన్ని శ్వాసిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు అండగా నిలిచారు. క్రమశిక్షణతో కూడిన ఆయన జీవితం నేటి తరం నాయకులకు ఆదర్శం." అని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ అడిక్ మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణ యాదవ్, బాబు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో కల్తీ నెయ్యి కేంద్రం సీజ్

- 530 కిలోల కల్తీ నెయ్యి స్వాధీనం


కల్తీ నెయ్యితో పట్టుబడ్డ నిందితుడు.

జూబ్లీహిల్స్, మార్చి 4, ప్రభాతవార్త:
బంజారాహిల్స్‌లోని భోలానగర్‌లో గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న కల్తీ నెయ్యి తయారీ కేంద్రాన్ని పోలీసులు సీజ్ చేశారు. సుమారు 530 కేజీల కల్తీ నెయ్యితోపాటు తయారీకి వాడే బాయిలర్లు, ప్యాకింగ్ మిషన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.18 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, G. RAMESH S/o G. SAILU R/o H.No. 3-60, Near Pochamma Temple, Weaker Section Colony, Nizampet, T.G. Has Changed my Name As GANDANI RAMULU.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
EE-II (56-కొంపల్లి, 59-దుండిగల్ & 60-మేడ్చల్, కుత్బుల్లాపూర్ జోన్
సీల్డ్ కొటేషన్ల కొరకు ప్రకటన
ప్రకటన సం. 03/సీల్డ్ కొటేషన్/EE-II(C-56,59&60)/CMC/2025-2026, తేది: 04.03.2026
క్ర.సం. 1 క్రింద పేర్కొన్న పని నిమిత్తం అర్హీకృత డీలర్లు/విక్రేతల నుండి సీల్డ్ కొటేషన్లు కోరబడుతున్నవి. కుత్బుల్లాపూర్ జోన్, CMCకు (a) ACP బ్యాక్ గ్రౌండ్ ప్యానల్‌తో 3mm దట్టమైన ఎక్రిలిక్/SS యొక్క తయారీ 3D లెటర్స్ తెలుగు/ఇంగ్లీష్ అక్షరాలు. (b) వివిధ సైజుల ఫ్లెక్సీ బ్యానర్లు. కొటేషన్ దాఖలు ప్రారంభ తేదీ & సమయం/కొటేషన్ దాఖలు ముగింపు తేదీ, సమయం: దాఖలు ప్రారంభ తేదీ & సమయం: 05.03.2026 మ.12.00 గం. దాఖలు ముగింపు తేదీ, సమయం: 09.03.2026 మ.12.00 గం. అధికారి పేరు, చిరునామా సెల్ నం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, QBZ, CMC వారి కార్యాలయంలో సీల్డ్ కొటేషన్లను 09.03.2026 మ.12.00 గం. ముందు దాఖలు చేయవలెను. సెల్ నం: 7995468066/7331181426. గమనిక: యూనిట్లతో రేట్స్ ప్రతిపాదించబడవలెను. సంబంధిత అధికారి చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, QBZ, CMC మరియు హెడ్ డ్రాఫ్ట్స్‌మన్, QBZ, CMC. ఈ పై పనికి తదుపరి వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II వారి కార్యాలయం, QBZ, CMC నుండి మరియు GHMC వెబ్‌సైట్ https://ghmc.gov.in/Tenderspage.aspx పొందవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-56,59&60, QBZ, CMC
DIPR.No.16340-PP/CL/Advt/1/2025-26, తేది: 04.03.2026

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT
AT : HAYATHNAGAR
O.S. No. 99 OF 2026
Between:
Laitha Shenoy and others, ...Plaintiffs
AND
The Tahshildar cum Mandal Revenue Officer and Another ...Defendants
NOTICE
To,
All Concerned
Please take notice that the above named plaintiff has filed the above suit for declaration of legal heirs of the Late. Suryanarayana Ramchander Rao against the defendants before this Hon'ble Court and the same is posted to 16.03.2026 for your appearance before the said Hon'ble Court at 10: 30 a.m., any one of you have any objections come along with your objections, failing which the matter will be decided in your absence and decreed ex-parte.
(By Order of the Hon'ble Court)
M. TRIVENI, G.R.K. PRASAD, Advocates, Dr. A.S.Rao Nagar, Secunderabad.

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.S. No. 94 OF 2026
Between:
1. Smt. Ajmeera Manasa, W/o. Late Ajmeera Yakub
2. Ajmeera Rushi, S/o. Late Ajmeera Yakub ...Plaintiffs
AND
1. The Tahsildar, Chennaraopet Mandal
2. The Divisional Railway Manager (DRM)
3. The Senior Divisional Personnel Officer (Sr. DPO)
4. The Senior Divisional Engineer (Co-ordination)
5. Sugali Suhasini D/o. Sugali Somla Naik
6. All Concerned ...Defendants
To,
All Concerned (Defendant No.6)
WHEREAS the plaintiffs have instituted the above suit seeking for Declaration to declare that Plaintiffs i.e., Smt. Ajmeera Manasa and Master Ajmeera Rushi as legal heirs of Late Ajmeera Yakub; mandatory injunction directing the Defendant Nos.2 to 4 to release the terminal and death benefits of deceased Late Ajmeera Yakub in favour of the Plaintiffs and; perpetual injunction restraining the Defendant Nos. 5 from receiving the terminal and death benefits of deceased Late Ajmeera Yakub. The person/s who are interested in the above matter is/are here by summoned to appear before the Hon'ble XI Junior Civil Judge, City Civil Court, Secunderabad at Secunderabad in person or by a pleader duly instructed and able to answer all the material questions on 18.03.2026 at 10:30 am to answer, support or object the claim of the plaintiffs. Take notice that in default of your appearance the suit will be heard and determined in your absence.
-By the order of the Court-
R.S.SUMITH RAJ, ADVOCATE
O/o. Flat No.402, Shri Krishna Residency, New Gaddiannaram, Hyderabad-60.

IN THE COURT OF THE HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT TELANGANA.
AT: L.B. NAGAR.
O.S. NO. 2799 OF 2019
BETWEEN:
GUMMI NARENDER REDDY. .... PLAINTIFF.
AND
PRAKASH SANDUPATLA & OTHERS. ...DEFENDANTS.
NOTICE
To
Pasham Ravinder Reddy S/o Raji Reddy, aged 52 years, Occu: Business, R/o H.No. 3-16-106/449, Venkatreddy Nagar, Ramanthapur, Uppal, Medchal-Malkajgiri District.
Please take Notice that, the above-named Plaintiff filed the above suit against you for Declaration of title and recovery of Documents of the suit plot bearing No. Plot No. 30, admeasuring an extent of 300 Sq.yards, in Sy.No. 338, situated at Pedda Amberpet Village, Abdullapurmet Mandal, Ranga Reddy District, the above suit is posted to 17-03-2026 for the appearance of you before the above-mentioned Court at 10-30 AM either in person or through an Advocate, failing which the Hon'ble Court will be decided the case in absence of you on merits.
// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/- M/s M. RAVI KUMAR, G. RAJA SHEKAR REDDY
ADVOCATES
Plot No. 82&83, Road No.1, Sri Venkateshwara Colony, Hasthinapuram Central, R.R. District-79.
Mobile No. 9440140870.

PUBLIC NOTICE
The General Public is here by informed that my Client Mrs. T RAMA VENKATESH, W/o. T R VENKATESH, Aged about 62 years, Occ - House wife, R/o. Plot No. 81, Vaikuntam, Gate No : 2, P&T Colony, Opp: Defence Accounts Office, Kharkhana, Tirumalgiri, Hyderabad District, Telangana had lost the Original Registered Sale Deed. Vide Document No: 27/1997, and Document No. 220/2000 registered in the office of Banjara Sub Registrar Office, Hyderabad District Pertaining to Premises Bearing No.201, on Second floor, SHILPA ARCADE, of MAHARISHI HOUSE, in MCH No. 8-2-248/A/201, Having Plinth area of 2288 Sqft, along with Having an undivided share of land of 50 Square yards,out of 3276 Square Yards, Out of 3276 Square Yards in entire premises no.s 8-2-703/1/A, 8-2-248/A, and 8-2-248/P/A, Situated at Road no.3, Banjara Hills, Hyderabad District, while travelling from her residence to Tirumalgiri on her Two Wheeler. My client has made several efforts to trace the said documents but could not found. If any person finds the said documents above mentioned may please return to my Client. Persons returning the Original Documents shall be duly rewarded. Hence this Public Notice.
Dr. M. PREM KUMAR
Advocate,
Ground floor, 358/C, BK Guda, S R Nagar, Hyderabad
Mob: 9700013145

ఎంబిబిఎస్ విద్యార్థులకు బిఎల్ఆర్ ట్రస్ట్ చేయూత : కెటిఆర్

ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్‌లు అందజేస్తున్న మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 4 ప్రభాతవార్త : ఎంబీబీఎస్ విద్యార్థులకు చేయూత అందించేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బిఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సుమారు 16 మంది విద్యార్థులకు విద్యా సంవత్సరం నిమిత్తం చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సమాజంలోని పేద విద్యార్థులు వైద్యులుగా ఎదిగేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సేవలు అభినందనీయమన్నారు.ప్రతి ఏటా అనేక మంది విద్యార్థులకు విద్యా ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతోనే బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య విద్య అభ్యసించే విద్యార్థులకు ఫీజుల భారం కలగకుండా చూస్తామని, భవిష్యత్తులో గొప్ప వైద్యులుగా మారి సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.1.82 కోట్లతో సిసి రోడ్డు పనులు : రజితరెడ్డి

ఉప్పల్ స్వరూప్‌నగర్‌లో సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 4 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ స్వరూప్ నగర్‌లో రూ.1.82 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని మాజీ కార్పొరేటర్ మందముల రజితరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే రూ.69 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం స్వరూప్ నగర్‌లో కాలనీవాసులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందని, అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వరూప్‌నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, సిద్దేశ్వర్, పూజారి హనుమంతు, సురేందర్‌రావు, శ్రీనివాసరెడ్డి, జ్ఞానేశ్వర్, సత్యనారాయణ, ఆనంద్ ప్రభు, కుమార్, పిసాటి అంజిరెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, వెంకటేష్, రాకేష్ నాయక్,సురేష్,పవన్,శ్రీనివాస్, పాల్గొన్నారు.

మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో రసాయన బంధంపై డా. లావణ్య విస్తృతోపన్యాసం

నేరేడ్ మెట్ , మార్చి 4,ప్రభాతవార్త :
విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరిలో వివిధ అకడమిక్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు తెలిపారు. ఈ నేపథ్యంలో కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రసాయన బంధం" అంశంపై విస్తృతోపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అదవి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యానగర్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. లావణ్య హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు. రసాయన బంధాల స్వభావం, అయానిక్,కోవేలెంట్ బంధాల మధ్య ఉన్న తేడాలు, వాటి లక్షణాలు, అణువుల నిర్మాణంలో రసాయన బంధాల ప్రాధాన్యత వంటి అంశాలను ఆమె సులభంగా వివరించారు. రసాయన బంధాలపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా ఔషధ తయారీ, పదార్థ శాస్త్రం, పరిశ్రమల అభివృద్ధి వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు తెలియజేశారు. శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించుకుని పరిశోధనాత్మక దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు.. కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకులు జి. స్వాతి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి


అనంత సరస్వతి నగర్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి

మల్కాజిగిరి మార్చి 4,ప్రభాతవార్త :
ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని అనంత సరస్వతి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు సందర్భంగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ఓ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్,పిట్టల శ్రీనివాస్, జి ఎన్ వి సతీష్ కుమార్,ఎస్ ఆర్ ప్రసాద్, టెంపుల్ చైర్మన్ కే హరీష్,ప్రవీణ్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్ గౌడ్, మైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, సయ్యద్ యూసిఫ్ బాయ్, బ్రహ్మయ్య రాందాస్ సంతోష్ ముదిరాజ్,నాగరాజు సురేష్ సింగ్,రాము,రామ కృష్ణ, సిరిగిరి రాజు,రఘు యాదవ్, సందీప్ గౌడ్, పాల్గొన్నారు

ఏపిఏయు కాలనీలో హోలి సంబరాల్లో మడిగెల విజయభాస్కర్‌రెడ్డి తదితరులు

హోళి సంబరాల్లో చిన్నారులు

హోళీ సంబురాల్లో బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

పోలీస్ సంబరాల్లో పాల్గొన్న మధురాఉపేందర్‌రెడ్డి

హోలీ సంబరాల్లో పాల్గొన్న దాసరి మల్లేష్, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

తార్నాకలో హోలీ వేడుకల్లో రంగులు చల్లుకుంటున్న మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి

అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్‌లో హోలీ సంబరాల్లో పాల్గొన్న వైద్యులు,సెంటర్ సిబ్బంది

హోలీ వేడుకలలో ప్రసంగిస్తున్న జిట్టా సురేందర్ రెడ్డి, చిత్రంలో నిర్వాహకులు దండెం రాజశేఖర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కొలను శంకర్ రెడ్డి, నవిన్ తదితరులు

అంబరాన్నంటిన హోలీ సంబరాలు

అంగరంగ వైభవంగా శ్రీ సత్యదేవుని కళ్యాణోత్సవం

-భారీగా తరలివచ్చిన భక్తులు..ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూజలు

శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న ఆలయ పండితులు దృశ్యం.

రామంతాపూర్, మార్చి 4 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని ప్రసిద్ది శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మార్చి 1 నుంచి జరుగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలలో ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఇ.ఎన్. విజయ భారతి, శంకర్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బుధవారం ఉదయం సేవా కాలం, హోమం, బలిహరణం అనంతరం శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి తిరుక్కళ్యాణోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ, హోమం, బలిహరణం తీర్థ ప్రసాద గోష్టి. గరుడ వాహన సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 5వ తేదిన సేవా కాలం, ఆరగింపు, ప్రసాద వినియోగం, హోమం, శ్రీ సుదర్శన నారసింహ ఇష్టి, ఆరోగ్యం, ఐశ్వర్యం, శ్రీ వారి గజవాహన రథోత్సవం ఉంటుందని తెలిపారు. 6వ తేదిన హోమం, మహాపూర్ణాహుతి, అష్టోత్తర శతకళశాభిషేకం,చక్ర తీర్థం, ఆరగింపు, చంద్ర ప్రభ వాహన సేవ ఉంటుందని తెలిపారు. బీట్నూరి విజయసారధి, యాజ్ఞీకుల శ్రీ మంగళ తిరుపతాచార్యులు, మంగళగిరి శ్రీనివాసాచార్యులు, దీవి శేష చార్యులు, సీతారామాచార్యుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

మురుగు నీటిలో మునిగిన రహదారి..

నేరేడ్‌మెట్ డివిజన్‌లో ప్రజల నరకయాతనం

నేరేడ్ మెట్,మార్చి 4,ప్రభాతవార్త :
నేరేడ్‌మెట్ డివిజన్‌లో బ్యాంకు కాలనీ నుంచి భగత్‌సింగ్ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి మురుగు నీరు, గుంతలతో అస్తవ్యస్తంగా మారి ప్రజలకు నరకప్రాయంగా మారింది. రోజూ వందలాది మంది పాదచారులు,వాహనదారులు ప్రయాణించే ఈ రహదారి ప్రస్తుతం మినీ కుంటలను తలపిస్తూ ప్రమాదకరంగా మారింది.మరో వైపు రామకృష్ణాపురం చెరువు పరిసర ప్రాంతాల్లోని వాజపేయి నగర్ నుంచి వచ్చే మురుగు నీరు చెరువులోకి సరిగా వెళ్లకుండా నాలాల్లో చెత్తా చెదారం పేరుకుపోవడంతో రహదారిపైనే నిలిచిపోతోంది. దీంతో రహదారి అంతా మురుగు నీటితో నిండిపోగా, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం లేకపోయినా రహదారి మురుగు నీటితో నిండిపోవడం స్థానికులకు మరింత ఆందోళన కలిగిస్తోంది.ప్రధానంగా వాజపేయి నగర్ నుంచి వచ్చే మురుగు నీటి కాలువ పటిష్టంగా లేకపోవడం, నాలా నిర్మాణం సరిగా చేపట్టకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమైంది. గుంతలతో నిండిన ఈ రహదారిపై ప్రయాణించడం వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. చిన్న వాహనాలు తరచూ జారిపడే పరిస్థితి నెలకొంది.ఇంతటి సమస్య నెలకొన్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టి, మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నాలాల శుభ్రత, రహదారి పునరుద్ధరణ చేపట్టకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం: తీగల

పది వేల మంది విద్యార్థులతో నిర్వహించిన క్యాన్సర్ రిబ్బన్ కార్యక్రమం సర్టిఫికేట్‌తో తీగల కృష్ణారెడ్డి, తీగల హరినాథ్‌రెడ్డి, తీగల అమర్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ తీగల అనితారెడ్డి: చిత్రంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సిఇఓ కృష్ణయ్య తదితరులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ మాజీ మేయర్, టికెఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా బుధవారం మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో టికెఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో రికార్డు స్థాయిలో పది వేల మంది విద్యార్థులతో క్యాన్సర్ రిబ్బన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో మలేషియాలో ఎనిమిది వేల మందితో ఇదే కార్యక్రమం జరిగి గిన్నిస్ బుక్ రికార్డులో ఎక్కగా దానిని అధిగమిస్తూ హైదరాబాద్‌లోని టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన కార్యక్రమం ప్రపంచ రికార్డు అయ్యింది. ఇందులో పాల్గొన్న విద్యార్థులతో పాటు పలువురి పేర్లు వరల్డ్ బుక్ ఆఫ్ లండన్‌లో నమోదు చేశారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సిఇఓ కె.కృష్ణయ్యతో కలిసి క్యాన్సర్ రిబ్బన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో క్యాన్సర్ కోరలు చాస్తున్నదనీ ఈ మహమ్మారి బారిన పడుతున్న బాధితులు క్రమంగా పెరుగుతుండడం ఆందోళనకర విషయమని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంపొందించుకొని తగిన జాగ్రత్తలతో పాటు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుంటే దాని బారినపడకుండా కాపాడుకోవచ్చని ఆయన అన్నారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సిఇఓ కృష్ణయ్య మాట్లాడుతూ క్యాన్సర్ గురించి వివరించి దాని పట్ల అవగాహన కార్యక్రమాలకు సహకరిస్తున్న టికెఆర్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్‌నాథ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితారెడ్డి, టాస్క్ సిఇఓ శ్రీకాంత్ సింహా, సి ఎల్ఎఫ్ఓ అల్వాల్ నారాయణ, వరల్డ్ బుక్ ఆఫ్ లండన్ డాక్టర్ ఇలాయాజర్, అంకాలజిస్టు రాకేష్ పిన్నింటిలతో పాటు టికెఆర్ కాలేజీలకు చెందిన ప్రిన్సిపాళ్లు, హెచ్ఓడి లు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడిపల్లిలో వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ ప్రతిష్టా మహోత్సవం..

-త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళా శాసనములతో ప్రతిష్టాపన

మేడిపల్లి, మార్చి 4 ప్రభాతవార్త : శ్రీ భూదేవి, శ్రీ నీలాదేవి సమే శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ప్రతిష్టా మహోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా నూతన ఆలయం స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కోసం మస్తాబయింది. మేడిపల్లి పి అండ్ టి కాలనీలోని సువిశాల ఆవరణలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయ నిర్మాణం చేపట్టారు. శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళా శాసనములతో ఈ ఆలయంలో యంత్ర ప్రతిష్టాపన జరగనుంది. ఈ మేరకు మార్చి 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు నూతన ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలు వైభవోపేతంగా జరగనున్నాయి. ఇందుకుగాను ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. నూతన ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలలో భాగంగా శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి శ్రీ వాస్తుముల మీద లోహన్యాసము , బీజాన్యాసము యంత్ర ప్రతిష్ఠస్థాపన కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్యన అత్యంత వేపంగా జరగనున్నాయి 5వ తేదీ గురువారం ఉదయం ప్రాతః కాల ఆరాధనలు, ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధన, కలశాభిషేకం, మూలమంత్ర, గాయత్రి మంత్ర, పంచ సూక్త హవన పరిహార హోమం, పూర్ణాహుతి, శ్రీ విష్ణు సహస్ర పారాయణం, 6వ తేదీ శుక్రవారం ప్రాతఃకాల ఆరాధన అనంతరం బింబ ప్రతిష్ట, ఉ దయం 9:45 గంటలకు చిత్త నక్షత్ర యుక్త మేష లగ్నమందు ఖిమహా కుంభాభిషేకంఖి ధ్వజస్తంభ ప్రతిష్ట, ప్రథమ ఆరాధన, ప్రథమ దర్శనం శ్రీ భూ, నీలాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రథమ కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరగనుంది. అనంతరం ఆశీర్వచనం, ఋత్విక్ సన్మానం, తీర్థ ప్రసాద గోష్టి జరగనుంది. , శ్రీ భూ నీలాదేవి సమే శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాన్ని అత్యంత వేడుకగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ తూము కుంట్ల శ్రీధర్ రెడ్డి, అధ్యక్షులు గుంటూరు విజయకుమార్ గుప్త వెల్లడించారు. ప్రతిష్టాపన మహోత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రత్యేక ఏర్పాటు చేశామని వారు వెల్లడించారు. సమావేశంలో ఆలయ కమిటీ కోశాధికారి తళ్లం చంద్రమోళి గుప్తా, సలహాదారులు ముక్తవరం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అంబటి నాగేష్, బోడపట్ల మోహన్ రెడ్డి, సహ కోశాధికారి వీరన్న గౌడ్ పాల్గొన్నారు.

వెంకటాపూర్ డ్రైనేజీ సమస్యలు పరిష్కరించకపోవడంపై జడ్‌సిని ఆశ్రయించిన బిఆర్ఎస్ నేత

శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళకు వినతి పత్రం ఇస్తున్న బాలాపూర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు సిల్వేరి సాంబశివ

సరూర్‌నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని వెంకటాపూర్‌లో గత కొంత కాలంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని గత బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్/ప్రస్తుత బడంగ్‌పేట్ సర్కిల్ డిసికి, డిఇఇ, ఎఇల దృష్టికి తీసుకెళ్ళి వినతి పత్రాలను సమర్పించినా ఫలితం లేకపోవడంతో స్థానిక బిఆర్ఎస్ నాయకుడు, నియోజకవర్గ బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ బుధవారం జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమీషనర్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు పలువురు స్థానికులతో ఆయన జడ్‌సి చంద్రకళను కలిసి డ్రైనేజీ సమస్యపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామంలో నిత్యం మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ ఉండడం వల్ల తీవ్ర దుర్గంధంతో స్థానిక ప్రజలు, వృద్ధులు, స్థానిక ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడి విద్యార్థులు, చిన్నారులు అవస్థలు పడుతున్నారని డిసికి వివరించారు. ఇదే విషయాన్ని గతంలో చాలా సార్లు కమీషనర్, డిసి, ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా స్పందన లేకుండా పోయిందని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో జోనల్ కమీషనర్‌గా ఈ సమస్యపై స్పందించి స్థానికులకు ఇబ్బందులు లేకుండా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ కాల్వ గణేష్ ముదిరాజ్, రాళ్ళబండి కుమార్ తదితరులు పాల్గొన్నారు. అయితే తమ వినతికి తక్షణమే స్పందించిన జోనల్ కమీషనర్ బడంగ్‌పేట్ డిసి, డిఇఇలతో ఫోన్‌లో మాట్లాడి సమస్యపై ఆరా తీశారని సాంబశివ వెల్లడించారు. అనంతరం డ్రైనేజీ సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభించి చర్యలు తీసుకుంటామని జడ్‌సి హామీనిచ్చారని ఆయన తెలిపారు. ఈ మేరకు వెంకటాపూర్ గ్రామస్తుల తరపున జోనల్ కమీషర్ చంద్రకళకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ : ఎమ్మెల్యే

పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎండి.జహంగీర్ తదితరులు

రామంతాపూర్, మార్చి 2 ప్రభాతవార్త : రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లోని సాయి వికాస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ నేత ఎం.డి.జహంగీర్ చేయూత అందించారు ఈ మేరకు బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పలువురు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, ఇతర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పరీక్ష ప్యాడ్‌తోపాటు,పెన్నులు,పెన్సిల్, ఇతర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, గంధం నాగేశ్వర్‌రావు, డా.బి.వి.చారి, అబ్బు, కైసర్, నిర్మల, ఐశ్వర్య, యాదమ్మ పాల్గొన్నారు.

ఎస్ఎన్‌డిపి పనుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎస్ఎన్‌డిపి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

సైదాబాద్, మార్చి 4 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్ రెడ్డి కాలనీలో చేపడుతున్న ఎస్ఎన్‌డిపి పనులను ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సరైన ముందస్తు ప్రణాళికలు లేకుండానే పనులు ప్రారంభించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం చేపడుతున్న పనుల్లో లెవల్స్ సరిపోవడం లేదని, ఎత్తుపల్లాలు పరిగణనలోకి తీసుకుంటూ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అవసరమైతే స్థానికంగా ఉన్న రిటైర్డ్ మున్సిపల్ అధికారులు దశరథరెడ్డి, మోహన్‌రెడ్డిల సహకారం తీసుకోవాలని సూచించారు. పనులు మందకొడిగా కొనసాగుతుండడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పనుల్లో వేగం పెంచి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. రెడ్డి కాలనీలోని కమ్యూనిటి హాల్ అదనపు అంతస్తు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డిపి ఇఇ వరలక్ష్మి, డిఇ శ్రవణ్‌కుమార్, ఎఇ మహేందర్‌రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ముదుపు రాజిరెడ్డి, నాయకులు చలమల యాదిరెడ్డి, ముద్ద కళ్యాణ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

హోలీ పండుగ సౌభ్రాతృత్వానికి ప్రతీక: ఉప్పల

హోలీ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ఎల్.బి.నగర్, మార్చి 4 ప్రభాతవార్త:
హోలీ పండుగ సౌభ్రాతృత్వానికి ప్రతీక అని ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు.బుధవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని నాగోల్ డివిజన్ పరిధిలోని కోఆపరేటివ్ బ్యాంక్‌కాలనీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులతో కలిసి హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో నాయకులు, కార్యకర్తలు, ఐవిఎఫ్ నాయకులు, జిహెచ్ఎంసి సిబ్బంది అభిమానులు పాల్గొనిపరస్పరం రంగులు చల్లుకుంటూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : చౌకి రవికుమార్


పదోన్నతి పొందిన అంకుష్ స్వర్ణలతను సన్మానిస్తున్న చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట, మార్చి 4 , ప్రభాతవార్త:
మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని శ్రీ పోచమ్మ దేవాలయం వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పేర్కొన్నారు. మలక్ పేట కు చెందిన జిమ్నాస్టిక్స్ కోచ్ అంకుష్ స్వర్ణలత రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ యూత్, స్పోర్ట్స్ ఆఫీసర్ గా పదోన్నతి పొందడంతో ఓల్డ్ మలక్ పేట్ శ్రీ పోచమ్మ దేవాలయంలో దేవాలయం కమిటీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పట్టుదలతో అన్ని రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటికొండ శ్యామ్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజలకు రంజాన్ కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

మలక్ పేట ,మార్చి 4, ప్రభాతవార్త:
ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్ పేట్ లోని హైటెక్ ఫంక్షన్ హాల్ లో ఓల్డ్ మాలక్ పేట్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్, శంకర్ నగర్, వాహెద్ నగర్, ఎంసిహెచ్ కాలనీ, మహబూబ్ మాన్షన్, ప్రిన్స్ బాడీగార్డ్ లైన్ తదితర ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే బలాల రంజాన్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్రార్, సైఫుద్ధిన్ షఫ్ తదితరులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్‌లో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌ను ఏర్పాటు చేయాలి



సరూర్‌నగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:
ప్రస్తుతం చంపాపేట్‌లో దీర్ఘకాలంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వల్ల స్థానికంగా పార్కింగ్‌తో పాటు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్న కారణంగా సదరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అక్కడి నుండి జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని నాదర్‌గుల్‌కు తరలించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులైన స్థానిక మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందాడి శ్రీరాంరెడ్డిలు కోరారు.ఈ మేరకు సీనియర్ పార్టీ నేతలు పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, బంగారి అశోక్, యాతం కుమార్ యాదవ్‌లతో కలిసి వారు బుధవారం చంపాపేట్ సబ్ రిజిస్ట్రార్‌ను కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి, శ్రీరాం రెడ్డిలు మాట్లాడుతూ నాదర్‌గుల్ ప్రాంతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. బాలాపూర్ మండలంలోనే అత్యధిక రెవెన్యూ విస్తీర్ణం ఉన్న నాదర్‌గుల్‌లో ఆఫీసును ఏర్పాటు చేస్తే అన్ని ప్రాంతాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. బడంగ్‌పేట్‌లో ఇప్ప టికే ప్రభుత్వానికి సంబంధించి చాలా ఏర్పాటయ్యాయనీ అయితే సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌ను మాత్రం బడంగ్‌పేట్‌కు ఆను కొని ఉండి ఎలాంటి ట్రాఫిక్ గానీ ఇతరత్రా సమస్యలు గానీ లేని నాదర్‌గుల్‌లో ఏర్పాటు చేయడం సమంసజంగా ఉంటుందని వెల్లడించారు. తమ వినతిని పరిగణలోకి తీసుకొని సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.